నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

మంగళవారం 20 జూన్ 2023 | TUESDAY, JUNE 20, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




మెదక్ నూతన కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

# పచ్చని వేడుక

- పండుగలా హరితోత్సవం
- పెద్ద ఎత్తున నాటిన మొక్కలు
- స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలు
- పలుచోట్ల ర్యాలీలు, సమావేశాలు
- విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు
- హరితహారం విజయాలు గోడ పత్రికల ఆవిష్కరణ
- మెదక్ కలెక్టరేట్‌లో మాస్ ప్లాంటేషన్
- కంది మండలం చేర్యాల్‌లో అట్టహాసంగా హరితోత్సవం
- పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ప్రముఖుల పిలుపు

-లోపలి పేజీల్లో..

**తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో** భాగంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమాన్ని వేడుకలా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా కందిలో కలెక్టర్ శరత్‌కుమార్, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, పుల్కల్ మండలం సింగూరు ప్రాజెక్టు వద్ద జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య మొక్కలు నాటారు. జోగిపేట, జహీరాబాద్‌లో ఎమ్మెల్యేలు క్రాంతికిరణ్, మాణిక్‌రావు స్థానికులతో కలిసి వేడుకలకు హాజరయ్యారు. మెదక్ నూతన కలెక్టరేట్ సముదాయం, నర్సాపూర్ పట్టణంలోని అర్బన్‌పార్కులో రాష్ట మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా అటవీశాఖాధికారి రవి ప్రసాద్‌తో కలిసి మాస్ ప్లాంటేషన్‌లో పాల్గొని మొక్కలు నాటి నీళ్లు పోశారు. పలుచోట్ల మొక్కల పెంపకానికి ప్రత్యేక కృషి చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులను సన్మానించారు. విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

- సంగారెడ్డి/మెదక్ న్యూస్‌నెట్‌వర్క్, జూన్ 19



కంది: మొక్క నాటి నీరు పోస్తున్న చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, చిత్రంలో సంగారెడ్డి కలెక్టర్ శరత్



పటాన్‌చెరు: రెండు వందల పడకల దవాఖాన నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కలెక్టర్ శరత్‌కుమార్, ఎస్పీ రమణకుమార్

## 22న పటాన్‌చెరుకు సీఎం కేసీఆర్

- పట్టణంలో సూపర్ స్పెషాలిటీ దవాఖానకు శంకుస్థాపన
- కొల్లూరులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం
- బహిరంగ సభకు ఏర్పాట్లు
- 150 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ
- స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ శరత్‌కుమార్, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎస్పీ రమణకుమార్
- సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపు

3

**సీఎం కేసీఆర్** ఈ నెల 22న పటాన్‌చెరుకు రానున్నారు. పట్టణంలో నిర్మించనున్న సూపర్ స్పెషాలిటీ దవాఖానకు భూమి పూజ, శంకుస్థాపన చేయనున్నారు. ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించి, ఐనోల్ గ్రామంలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్ల శ్మశాన వాటికలకు కేటాయించిన ఐదు ఎకరాల స్థలాల పత్రాలను ఆయా మతపెద్దలకు అందజేస్తారు. రామచంద్రాపురం మండలం కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా పటాన్‌చెరులో బహిరంగ సభను నిర్వహించనున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై సోమవారం కలెక్టర్ శరత్‌కుమార్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎస్పీరమణ కుమార్‌లతో సమావేశం నిర్వహించారు.

- పటాన్‌చెరు, జూన్ 19



## విద్యారంగంలో విప్లవం

- సీఎం కేసీఆర్ పాలనలో విద్యారంగానికి పెద్దపీట
- సంగారెడ్డికి మెడికల్, నర్సింగ్ కాలేజీలు మంజూరు
- దేశంలో మొట్టమొదటి గిరిజన గురుకుల లా కాలేజీ ఏర్పాటు
- అగ్రికల్చర్, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు
- జిల్లాలో 44 గురుకుల పాఠశాలు, కళాశాలలు
- సంగారెడ్డి, నారాయణఖేడ్‌లో సైన్స్ మ్యూజియాలు
- మెదక్ జిల్లాలో 'మన ఊరు-మనబడి'కి 313 బడులు ఎంపిక
- రూ. 130 కోట్లతో అన్ని మౌలిక వసతుల కల్పన
- నాలుగు కేజీబీవీలు ఇంటర్‌స్థాయికి అప్‌గ్రేడ్

మధ్యపేజీల్లో..




మన ఊరు-మనబడి కార్యక్రమంలో కార్పొరేట్‌ను తలపించేలా తీర్చిదిద్దిన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ ప్రభుత్వ పాఠశాల

**ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసి,** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సీఎం కేసీఆర్ వినూత్న సంస్కరణలు తీసుకొచ్చారు. కేజీబీవీలు, గురుకులాలు, ఆదర్శ పాఠశాలలను నెలకొల్పి కేజీ టు పీజీ వరకు ప్రభుత్వం ఉచిత విద్యను అమలుచేస్తున్నది. కార్పొరేట్ స్థాయిలో ఆంగ్లంలో విద్యాబోధన చేయిస్తున్నది. సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నది. మన ఊరు-మనబడి ద్వారా రూ.వేల కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నది. విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణీ చేస్తున్నది. సంగారెడ్డి జిల్లాలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసింది. దీనికి అనుసంధానంగా నర్సింగ్ కాలేజీని సైతం నిర్మిస్తున్నది. దేశంలోనే మొదటి గిరిజన రెసిడెన్షియల్ లా కాలేజీని జిల్లా కేంద్రంలో ప్రారంభించింది. అగ్రికల్చర్, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలనూ అందుబాటులోకి తీసుకొచ్చింది. మన ఊరు-మనబడి కింద మొదటి విడుతలో 441 పాఠశాలలను ఎంపిక చేసి తాగునీటి వసతి, ఫర్నిచర్, ప్రహరీలు, కిచెన్‌షెడ్లు, మరుగుదొడ్ల నిర్మాణం తదితర 12 రకాల సౌకర్యాలు కల్పిస్తున్నది. మెదక్ జిల్లాలో మన ఊరు-మనబడిలో భాగంగా తొలివిడుతలో 313 పాఠశాలల ఎంపిక చేసి అభివృద్ధి పనుల కోసం రూ. 130 కోట్లు మంజూరు చేసింది. 15 కేజీబీవీల్లో నాలుగింటిని ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేసింది.

- సంగారెడ్డి (నమస్తే తెలంగాణ)/ మెదక్ మున్సిపాలిటీ, జూన్ 19